క్లుప్తంగా

వ్యాధులపై అవగాహన అవసరం
చౌదరిగూడలో వైద్య శిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కొందుర్గు: ప్రతిఒక్కరూ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ అమిత జోసెఫ్ పేర్కొన్నారు. కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం చౌదరిగూడ మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అమిత జోసెఫ్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ లుదియా, ఎంపీహెచ్‌ఓ శ్రీనివాస్, హెచ్‌ఎస్ పుష్పలత, అశ్వాక్, సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఐక్యవేదిక రైతులు, నాయకులు

కేశంపేట: రుణమాఫీ చేయాలని రైతులు తహసీల్దార్ అజాంఅలీకి వినతిప్రతం అందజేశారు. మండల కేంద్రంలో రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం రైతుదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం కొందరికే రుణమాఫీ చేసిందని, తమకు అమలు కాలేదని, వెంటనే అర్హులందరికీ మాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. అనంతరం రైతులు రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ అజాంఅలీకి వినతిపత్రం అందజేసి తమ సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముల్తాంకార్ శివాజీ, ఈశ్వరయ్య, యాదయ్య, ప్రవీణ్, రాములు, మల్లేష్, కిష్టయ్య, రాము, శంకర్, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపాలని వినతి

షాద్‌నగర్ రూరల్: షాద్‌నగర్ రైల్వేస్టేషన్లో సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుడు మఠం రుషికేష్ ఎంపీ డీకే అరుణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ ప్రాంతం రోజురోజుకు అభివృద్ధి చెందుతుందని, ప్రయాణికుల సంఖ్య రెట్టింపవుతుందన్నారు. పట్టణం మీదుగా వెళ్తున్న మంగళూరు ఎక్స్‌ప్రెస్, యశ్వంత్‌పూర్, వందేభారత్, మైసూర్ ఎక్స్‌ప్రెస్, సంపర్క్‌క్రాంతివంటి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను షాద్‌నగర్ రైల్వేస్టేషన్‌లో నిలిపేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక


శంకర్‌పల్లి మండల కార్యవర్గం

శంకర్‌పల్లి: మండల పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమక్షంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా మాణిక్యం, ప్రధాన కార్యదర్శిగా బాల్‌రాజ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రాజశేఖర్, సుజేంద్రరావు, మల్లికార్జున్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకోవాలి

షాబాద్: పేద విద్యార్థులను దాతలు ఆదుకోవాలని షాబాద్ ఎంఈఓ శంకర్‌రాథోడ్ పేర్కొన్నారు. గురువారం నాగర్‌గూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, మ్యాట్లు, చెప్పులు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చంద్రయ్య, అంకిత ఫౌండేషన్ ఎన్‌జీఓ సంస్థ ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు కావలసిన అవసరాలను గుర్తించి దాతలు సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం చైర్మన్ ఈదుల నర్సింహులుగౌడ్, అప్పల్లిగూడ హెచ్‌ఎం స్వాతి, నాగర్‌గూడ పాఠశాల హెచ్ ఎం కృష్ణ, ఉపాధ్యాయురాలు కవిత పాల్గొన్నారు.

భద్రతపై అవగాహన

మొయినాబాద్: మండల కేంద్రంలోని మమత హైస్కూల్లో గురువారం షీటీం పోలీసులు మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, చిన్న పిల్లలతో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, టీజ్ చేసినా 100కు డయల్ చేయాలన్నారు. సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల షీటీం సభ్యులు మల్లేష్, రేష్మా, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.


షాద్‌నగర్: ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


చేవెళ్ల: నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు, గ్రామస్తులు

ఐలమ్మ ఆశయ సాధనకు కృషి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. చేవెళ్ల మండల రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. షాద్‌నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలోని పలుమండలాల్లో రజకసంఘం నాయకులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. పీడిత ప్రజానికానికి చాకలి ఐలమ్మ చూపిన తెగువ, త్యాగం, పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.


చేవెళ్ల: నివాళులర్పిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు


షాబాద్: నివాళులర్పిస్తున్న రజక సంఘం జిల్లా జేఏసీ అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య తదితరులు


షాద్‌నగర్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, తదితరులు


కేశంపేట: ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు


శంకర్‌పల్లి: నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు


చేవెళ్ల: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


మొయినాబాద్: చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అర్హులైన ప్రతిఒక్కరికీ రుణమాఫీ

ఏడీ రాజారత్నం

షాద్‌నగర్ రూరల్: అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని ఏడీ రాజారత్నం అన్నారు. గురువారం పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ దారమోనిబక్కన్నయాదవ్ ఆధ్వర్యంలో మహాజన సభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏడీ రాజారత్నం హాజరై మాట్లాడారు. పేద రైతులను ఆదుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. కుటుంబ నిర్ధారణకోసం రైతులు ఆధార్‌కార్డు తీసుకొని ఈ నెల 28వరకు వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. అనంతరం సహకార బ్యాంకు మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ...రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఏఓ నిషాంత్‌కుమార్, సింగిల్‌విండో డైరెక్టర్లు పాండురంగారెడ్డి, నందిగామ శ్రీనివాస్, కార్యదర్శులు రఘునందన్, వెంకటయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజారత్నం

పర్యావరణ పరిరక్షణకు చర్యలు

షాద్‌నగర్: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలని వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సూరిశెట్టి నర్సింహా అన్నారు. వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో గురువారం షాద్‌నగర్ మున్సిపాలిటీ చటాన్‌పల్లి గ్రామంలోని బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు, కన్యకాపరమేశ్వరి దేవాలయంలో క్లబ్ సభ్యులు సీడ్ బాల్ తయారు చేశారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడారు. రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతుందని, దీంతో భూమిపై ఉండే జీవరాశులు వ్యాధుల బారిన పడుతాయన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 28న కోటి మొక్కలు నాటే లక్ష్యంతో సీడ్ బాల్స్ తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వాడకట్టు విజయ్ కుమార్, గుడిపల్లి వెంకటరమణ, కొండ రమ, కల్వ పుష్పాంజలి, కల్వ మాణిక్యం, స్వప్న, రాజేష్, యంసాని శ్రీనివాస్, పెద్ది రాంమోహన్, తాటి రామచంద్రుడు, సత్యనారాయణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.


బీసీ గురుకుల పాఠశాలలో సీడ్ బాల్ తయారు చేస్తున్న విద్యార్థులు

ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరి పాటించాలి


కేసులు పరిష్కరిస్తున్న రిటైర్డు జడ్జి సాంబశివుడు

చేవెళ్ల: ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలని రాజేంద్రనగర్ ఏసీపీ ఎ బాలాజీ పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల కోర్టు ఆవరణలో రిటైర్డు జడ్జి సాంబశివుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌ను ఆయన పరిశీలించారు. 50 మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో రూ. 1,30,000ల జరిమానలు విధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపినా, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా నడిపినా చట్టరీత్యా నేరమన్నారు. చేవెళ్ల, శంకర్‌పల్లి, మోకిల, షాబాద్, పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన ట్రాఫిక్ కేసులను, పెండింగ్ కేసులను పరిష్కరించుకునేందుకు ఈ నెల 28వరకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వెంకటేశం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫోకస్‌లైట్ల అందజేత

చేవెళ్ల: చేవెళ్ల లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల ఏర్పాటుకోసం దాత కొనేరు హరిలాల్ 10 ఫోకస్ లైట్లను ఆలయ పూజారి వామానాచార్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడారు. అడిగిన వెంటనే సహాయం చేసినందుకు హరిలాల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో దశరథ్, పి మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది
P.V. లక్ష్మి W/o Vasanpayan, 60 Yrs, వృత్తిగృహిణి, R/o H.No. 12-13-464, స్ట్రీట్ నెం.1, తార్నాక, సికింద్రాబాద్, ప్రస్తుత నివాసం పోరీపూర్ ఫార్మాహౌస్, షాద్‌నగర్ గారికి సంబంధించిన హైదరాబాద్‌నగరం, హనుమాన్ నగర్ కాలనీ, చైతన్యపురిలోని ప్లాట్ నెం.52, రోడ్ నెం.4Aలో విస్తీర్ణం 585 చ.గజాలకు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.6616/1978ను పోరీపూర్ ఫార్మాహౌస్, ఫరూఖ్‌నగర్ (మం.)లో తప్పిపోయాయి. ఎవరికైనా దొరికితే దయచేసి సంప్రదించండి.
7021916380

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

షాద్‌నగర్: ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్‌ఎం ఆవుల రవి పేర్కొన్నారు. స్వచ్ఛతా హీ సేవలో భాగంగా గురువారం మండల పరిధిలోని విఠ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పరిసరాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

తడి, పొడి చెత్తను వేరు చేయాలి: కమిషనర్

శంకర్‌పల్లి: తడి, పొడి చెత్తను వేరు చేసి, ఇంటికి వచ్చే చెత్త తీసుకెళ్లే సిబ్బందికి ఇవ్వాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శంకర్‌పల్లిలోని పలు పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల శుభ్రతపై అవగాహన కమిషనర్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షాబాద్: ముందస్తు జాగ్రత్తలతో రోగాలను దూరం చేయొచ్చని షాబాద్ ఎంపీడీవో అపర్ణ పేర్కొన్నారు. షాబాద్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రలో డ్రైడే ఫ్రైడే, స్వచ్ఛతా హీ సేవా నిర్వహించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఎంపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గు: ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని వీరన్నపేట పంచాయతి కార్యదర్శి రవీందర్ సూచించారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామంలో పిచ్చిమొక్కలు తొలగించి వీధులు శుభ్రం చేశారు. మాజీ సర్పంచ్ కుబ్రాబీ, మాజీ ఎంపీటీసీ రమేష్, అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, జులేకా బేగం, ఆశా వర్కర్ కవిత పాల్గొన్నారు.


షాద్‌నగర్: మాట్లాడుతున్న హెచ్‌ఎం ఆవుల రవి


శంకర్‌పల్లి చౌరస్తాలో విద్యార్థుల మానవహారం

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేస్తున్న యాదయ్య, మధుసూదన్‌రెడ్డి


ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, చెన్నాభాయ్ తదితరులు

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గురువారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు రూ.2లక్షల రుణమాఫీ చేసి, సీఎం రేవంత్ రెడ్డి రైతుల రుణం తీర్చుకున్నాడన్నారు. పేదల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే తప్పదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ అపర్ణ, సున్నపు వసంతం, మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

కులమతాలకు అతీతంగా సోదరభావాన్ని అలవర్చు కోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని మీరాపూర్ దర్గాలో చెన్నాభాయ్‌తో కలిసి ప్రత్యేక పార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింలు సౌభాతృత్వంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రవీందర్‌నాయక్, జనార్దన్‌రెడ్డి, ఖాజామీయా తదితరులు పాల్గొన్నారు.

మెహర్బానీ అవసరం లేదు..

మెహర్బానీ అవసరం లేదు. ఇష్టం ఉంటే ఇక్కడ పని చేయండి లేకపోతే వెళ్లిపోండని షాబాద్ తహసీల్దార్ ఎండీ అన్వర్‌పై ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఎల్పీజీ గ్యాస్ ధ్రువపత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ హాజరు కాకపోవడంతో ఆయనను ఎంపీడీఓ ఛాంబర్‌కు పిలిపించి, రెవెన్యూ శాఖకు సంబంధించిన కార్యక్రమానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలకు పనులు చేయడానికి వచ్చిన మీరు మెహర్బానీలు చేయనవసరం లేదని మండిపడ్డారు. తనకు రిజిస్ట్రేషన్లు ఉన్నందున హాజరు కాలేదని తహసీల్దార్ బదులిచ్చారు.

ఇన్‌చార్జ్ ఎంఈఓల బాధ్యతల స్వీకరణ

చేవెళ్ల: ప్రభుత్వం అన్ని మండలాలకు కొత్తగా ఇన్‌చార్జి ఎంఈఓలను నియమించింది. చేవెళ్ల మండలానికి కొత్తగా ఎల్ పురన్‌దాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. చేవెళ్ల మండలంలోని మల్కాపూర్ జేడ్పీహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఉన్న ఎల్ పురన్‌దాస్ మండల నోడల్ అధికారిగా పనిచేశారు. ఆయనకు మండల ఇన్‌చార్జి విద్యాధికారిగా ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఆయనను మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాలకు చెందిన నాయకులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికి సన్మానించారు.

కేశంపేట: మండల ఇన్‌చార్జి విద్యాధికారిగా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రవి కుమార్, ఉపాధ్యక్షుడు ప్రకాశ్, కార్యదర్శి వెంకట్ ప్రసాద్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

షాబాద్: మండల ఇన్‌చార్జి విద్యాధికారిగా సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం లక్ష్మణ్‌ను నియమించారు. గురువారం స్థానిక ఎంఆర్సీ భవనంలో లక్ష్మణ్ బాధ్యతలు స్వీకరించారు.

కొత్తూరులో..

కొత్తూరు: మండల నూతన ఎంఈవోగా కొత్తూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎంగా విధులు నిర్వహించిన అంగూర్‌నాయక్ బాధ్యతలు స్వీకరించారు.


కొత్తూరు: అంగూర్ నాయక్‌ను సన్మానిస్తున్న సిబ్బంది


ఎల్ పురన్‌దాస్


లక్ష్మణ్


కేశంపేట: చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు

బీజేపీ బలోపేతమే ధ్యేయం

మొయినాబాద్: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ఇన్‌చార్జి అరవింద్ మీనన్ పేర్కొన్నారు. పెద్ద మంగళారం గ్రామంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డితో కలిసి ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరవింద్ మీనన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు అంజన్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సన్‌వెల్లి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మదన్‌మోహన్‌గుప్తా, మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల ఇంచార్జి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యమని బీజేవైఎం మండల అధ్యక్షుడు మహేశ్ పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో ప్రతి ఇంటికీ తిరిగి సభ్యత్వ నమోదు నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సభ్యత్వ నమోదును ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, అశోక్, భాను, తదితరులు పాల్గొన్నారు.


మొయినాబాద్: పెద్దమంగళారంలో సభ్యత్వ నమోదులో మాట్లాడుతున్న అరవింద్ మీనన్

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
జి. మల్లికార్జున్
9505507564